మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
ఆదివారం 7 ఏప్రిల్ 2024 పేజీలు 8

# ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించాలి

**- జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్**




**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్ :** గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, గర్భ విచ్ఛిత్తి చట్టం నియమ నిబంధనలు ఆసుపత్రులు,స్కానింగ్ సెంటర్లు పాటించాలని జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ (కలక్టరేట్ ) సమావేశ మందిరంలో క్లీనికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, గర్భ విచ్ఛిత్తి చట్టం, సిజేరియన్ ఆపరేషన్ తగ్గించడం గురించి జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లందరికి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన పెంచుకొని ప్రతి హాస్పిటల్ నియమ నిబంధనలతో నడుచుకోవాలని సూచించారు. ముఖ్యంగా క్వాలిఫైడ్ డాక్టర్స్, క్వాలిఫైడ్ నర్సింగ్ స్టాఫ్, టెక్నీషియన్స్ మాత్రమే హాస్పిటల్స్ లో పనిచేయాలని, అదేవిధంగా చట్ట ప్రకారం సరిపోయినంత స్థలము, వెంటిలేషన్ నీటి వసతి, టాయిలెట్స్ ఆడవారికి మగవారికి ప్రత్యేకంగా ఏర్పాట్లు ఉండాలని అన్నారు. వీటితోపాటు హాస్పిటల్లో అందించే వైద్య సేవల వివరాలు, వాటికి తీసుకునే ఫీజుల వివరాలు కచ్చితంగా బోర్డు పెట్టాలని అన్నారు .ఇలా లేనివారికి రిజిస్ట్రేషన్ చేయడం జరగదని, అదే కాకుండా మొదటి శిక్షగా 20,000 జరిమానా విధించ నున్నట్లు తెలిపారు. ఇదే కాకుండా గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్ట ప్రకారం పిండం యొక్క లింగ నిర్ధారణ చేయకూడదని, అదే కాకుండా రికార్డ్స్ గాని, ఫాం ఎఫ్ గాని సరిగ్గా లేని వారికి మొదటి శిక్షగా 50వేల జరిమానా విధించడం జరుగు తుందని ఆయన తెలిపారు. ఇదే తప్పులు మళ్ళీ మళ్ళీ చేస్తే జరిమాణాలు పెంచడంతోపాటు హాస్పిటల్ రిజిస్ట్రేషన్, డాక్టర్ల సర్టిఫికెట్లు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ చట్ట పరిధిలో నడుచుకుంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాది కార సంస్థ కార్య దర్శి శ్రీమతి సంధ్యా రాణి మాట్లాడుతూ గర్భ విచ్ఛిత్తి చట్టం కొన్ని సవరణలతో ఆమోదించబడిందని, మహిళల భద్రత మరియు శ్రేయస్సు వైపు ఒక అడుగు ఈ చట్టం అని,దీని ద్వారా చాలా మంది మహిళలు ప్రయోజనం పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,శిక్షణా ఐ.పి.ఎస్.అధికారి చిత్త రంజన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృష్ణ , ఐ.ఎం. ఏ అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్ , ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్, శ్రీమతి గోవర్ధిని,ఎన్ జి. ఓ ఇందిరా ప్రియదర్శిని, డాక్టర్ భాస్కర్ నాయక్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ రఫీక్, ప్రోగ్రాం అధికారులు,మాస్ మీడియా అధికారి డాక్టర్ తిరుపతిరావు వైద్యులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన

**– జిల్లా కలెక్టర్ కోయ హర్ష**



**నారయణ పేట మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ కూలీలకు రోజువారి కనీస వేతనం వచ్చేలా పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ ఊట్కూరు మండలంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధి హామీ ద్వారా పని కల్పించి కూలీలను ఆదుకుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం: చేపట్టిన ఉపాధి హామీ పనులను ప్రణాళిక ప్రకారం కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పనులకు వచ్చే కూలీల పేర్లను మస్టర్లలో తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. రోజుకు ఎంత కూలీ పడుతుందని అక్కడ పనిచేస్తున్న కూలీలను అడిగి తెలుసుకున్నారు. గత వారం కిందట ఎంత పని చేశారని, ఎంత కూలీ పడిందని కూలీలను అడిగారు. ఉపాధి కూలీలకు పని చేసే చోటా త్రాగునీరు ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. వరి ధాన్యం నాణ్యతగా కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఊట్కూర్ కు వెళ్లే దారిలో ఇరువైపుల గల రెండు రైస్ మిల్లులను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాలేజీ హాస్టల్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ పై

## వార్డెన్ల వేధింపులు ఆపాలి - సిఐటియు



**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కళాశాల హాస్టల్ లో పనిచేసే ఔట్సోర్సింగ్ వర్కర్ల పైన వసతి గృహాధికారులు జ్యోతి రెడ్డి, స్వరూప రాణి వేధింపులు ఆపాలని సిఐటి యూ ఆధ్వర్యంలో శనివారం జిల్లా అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ మోహన్ రావుకు వినతిపత్రం ఇచ్చారు. సందర్భంగా సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి మాట్లాడుతూ హాస్టల్ వర్కర్లను బదిలీ చేయాలని డిడి పై ఒత్తిడి తీసుకొచ్చి అనేక రకాల ఆరోపణలకు పాల్పడిన వార్డెన్లపైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. వర్కర్లను ఇబ్బంది కి గురి చేస్తున్న వార్డెన్లపైన చర్యలు తీసుకోవాలని బదిలీలు రద్దు పరచాలని వివరించారు. ఆధిపత్య భావజాలంతో వర్కర్లపై వివక్షకు గురిచేస్తున్నారని, సంబంధం లేని పనులు చెప్పి ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్, జిల్లా నాయకులు రాజ్ కుమార్ మరియు హాస్టల్ వర్కర్స్ సిబ్బంది అలివేల ,శివ లీల, గీత ,లతా శంకరమ్మ ,ఉమా, అంజమ్మ ఉన్నారు.

# తాగునీటి సమస్యలు

## తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా మందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తో కలిసి ప్రస్తుత పరిస్థితిలో త్రాగునీటి సరఫరా అంశంపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గత వారం జరిగిన సమీక్షలో తీసుకున్న నిర్ణయాల పట్ల చేపట్టిన పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వచ్చే రెండు నెలల్లో ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా పూర్తి బాధ్యతతో పని చేయాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల స్థాయి అధికారులు అందరూ ప్రతిరోజు నాలుగు గ్రామాలను సందర్శించి ఎల్లో జోన్, ఆరెంజ్ జోన్ వివరాలను అందజేయలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా గ్రామాలలో ప్రత్యమ్నయ చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట చేతి పంపులు బోరు మోటార్లు, పైప్ లైన్ ల మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాను సక్రమంగా నిర్వహించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని వచ్చే రెండు నెలలు ప్రజలకు ఎలాంటి నీటి సమస్యలు తరతకుండా చూడాలని సూచించారు. మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, జెడ్పి సీఈవో కాంతమ్మ, డిఆర్డిఓ నర్సింగరావు, డిపిఓ వెంకట్ రెడ్డి, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, మిషన్ భగీరథ డీఈలు, ఏఈ లు పాల్గొన్నారు.

## దేశంలో నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని కావడం ఖాయం బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గప్రసాద్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** దేశంలో నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని కావడం ఖాయమని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గప్రసాద్ అన్నారు. శనివారం భారతీయ జనతాపార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని 22వ వార్డులో బిజెపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచడం జరిగింది, ఈ సందర్భంగ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దశాబ్దంలో గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని విధంగ వివిధ రంగాలలో అభివృద్ధిలో దూసుకపోతుందన్నారు, ప్రపంచంలో అత్యున్నత శ్రేణి దేశాలసరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత భారతీయజనతాపార్టీదని అన్నారు, తెలంగాణలో 17 లోకసభ సీట్లు గెలువాలన్నారు, నాగర్ కర్నూల్ లో పోతుగంటి భరత్ ప్రసాద్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్, బృంగి వివేకానంద, రవి గౌడ్, న్యాయవాది మల్లేష్,శ్రీకాంత్,రాములు, వినయ్, మధుసూదన్ రెడ్డి, చింటూ, సాయి తదితరులు ఉన్నారు.

## యువత ముఖ్యంగా రాజకీయ రంగంలో రాణించాలి పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రామలింగం



**మక్తల్, మేజర్ న్యూస్:** పాలమూరు పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో అత్యధికంగా యువత ఉందని పాలమూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి రుద్ర సముద్రం రామలింగం పేర్కొన్నారు ఏడు నియోజకవర్గాలలో యువతను పూర్తిగా మర్చిపోయిన రెండు జాతీయ పార్టీలు ఈరోజు లోక్ సభ ఎలక్షన్లు ఉన్నాయని చెప్పి అటు బీజేపీ ఇటు కాంగ్రెస్ రెండు కూడా మాయమాటలు చెప్పి యువత జీవితాలను నాశనం చేస్తున్నది ఆగ్రహ వ్యక్తం చేశారు.నిజంగా యువతపై కేంద్రానికి రాష్ట్రానికి చిత్తశుద్ధి ఉంటే పాలమూరు జిల్లాకు సంబంధించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు. కాబట్టి జీవోలు తీయడం జీవోలు ఇవ్వడం చాలా సులువు దానికి ఇక్కడ పాలమూరు పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్న వంశీచందర్ రెడ్డి అనుకుంటే ఏడు నియోజకవర్గాల్లో యువత కోసం ఒకొక్క నియోజకవర్గానికి యాభై కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేసే విధంగా ఉంది నిజంగా యువతపై చిత్తశుద్ధి ఉంటే ఈ పని చల్లా వంశీధర్ రెడ్డి చేస్తారా ?? అని అన్నారు. ఏడు నియోజకవర్గాల్లో ఉన్నటువంటి యువత మొత్తం కూడా ఒక్కసారి ఆలోచించండి మీరు వేసే ఓటు ఎంత విలువైందో వాళ్ళిద్దరిలో ఎవరు గెలిచినా ఈ ప్రాంతంలో ఉండేవారు కాదు నేను స్వతంత్ర అభ్యర్థిగా బడిలో ఉంటునా ? నేను ఓడిన గెలిచిన పాలమూరులోనే ఉంటా కాబట్టి ఒక్కసారి ఆలోచించండి విలువైన వజ్రాయుధాన్ని వృధా చేయకండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు వెయ్యండి మీకై మీకోసం పాలమూరులోనే ఉంటా ప్రతి యువత కోసం పని చేస్తా అని అన్నారు.

## భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ ఆలార్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఫాల్గుణ మాసం శనివారం శని త్రయోదశి నాడు వేదమంత్రోచరణల మధ్య సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తులచే భక్తిశ్రద్ధలతో జరిగినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు.ఈరోజు 22 మంది దంపతులతో సామూహికంగా వ్రతాలలో వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని వ్రతాలు చేశారని అన్నారు.ఎ. భక్తులకు ప్రతిరోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు దేవాలయంలో చేయనున్నట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి సిహెచ్ రంగారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్చకులు జయంత్,శుక్ల,చక్రపాణి, ఆలయ సిబ్బంది శ్రీరాం బాబయ్య,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పైన పోలీసుల దాడులు

### 36970 నగదు ఏడు సెల్ ఫోన్ల స్వాధీనం

బిజినాపల్లి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మంగనూరు గ్రామ సమీపంలో లింగారెడ్డి కుంట వద్ద పేకాట ఆడుతున్న పావురం పైన పోలీసులు మెరుపు దాడులు చేశారు మంగళూరు గ్రామంలో గత కొద్ది కాలంగా పేకాట ఆడుతున్నారు అన్న సమాచారం రావడంతో స్థానిక ఎస్సై నాగ శేఖర్ రెడ్డి శు క్రవారం రాత్రి తన సిబ్బందితో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి ఏడు మందిని అదుపులోకి తీసుకున్నారు పేకాట ఆడుతున్న వారితో 36970 రూపాయల నగదు తో పాటు ఏడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు సంఘటనలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగ శేఖర్ రెడ్డి తెలిపారు.

## అమ్రాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** సందర్భంగా నాగర్ కర్నూల్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గారి ఇంటి పైన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని కార్యకర్తలతో కలిసి ఎగరేయడం జరిగింది 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు గారు మాట్లాడుతూ పార్టీ కోసం సిద్ధాంతం కోసం ఎంతోమంది కార్యకర్తలు ప్రాణ త్యాగం చేయడం జరిగింది అలాంటి కార్యకర్తల కల నెరవేరాలంటే మూడోసారి భారత ప్రధానిగా నరేంద్ర మోడీ గారిని చేయడమే ఇప్పుడు మన ముందున్నటువంటి కర్తవ్యం ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని ఈ స్థాయికి రావడం జరిగింది. దేశం మళ్ళీ తలెత్తుకొని నిలబడాలంటే 400 ఎంపీ సీట్లను సాధించాల్సినటువంటి అవసరం ఉంది కావున ప్రతి ఒక్కరూ ఒక సైనికునిగా పనిచేసే నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ సీటు ను గెలిచి నరేంద్ర మోడీ గారికి కానుకగా పంపాలని దృఢ సంకల్పంతో ప్రచారంలో ముందుకు సాగాలని భరత జాతి పునర్నిర్మాణానికై భారతీయ జనతా వైభవ దీప్తితో సాగుతున్న కమలరత ప్రజా ఆశీర్వాద బలంతో సమస్యల ఘనంగా తెలంగాణలో విజయపథం వైపు నడిపిస్తున్న ప్రతి ఒక కార్యకర్తకి నాయకులకు మరియు మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ తరపున శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ మండల అధ్యక్షులు గోలి రాజు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నోముల చంద్రయ్య గౌడ్ అమ్రాబాద్ మండల ఉపాధ్యక్షులు గోలి శివ బిజెపి సీనియర్ నాయకులు భోగరాజు శంకర్ నోముల పరమేష్ గౌడ్ నోముల శంకర్ గౌడ్ గోలి ఆంజనేయులు వెలిజాల అభిరామ్ డీజే రాజు మొగిలి గణేష్ కంచర్ల అజయ్ నోముల ప్రశాంత్ సతీష్ కుమార్ గోవింద మహేష్ విక్రమ్ గౌడ్ బాత్క అరవింద్ యాదవ్ పచ్చిపాల భరత్ యాదవ్ రాజు గౌడ

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**- రైతులకు మద్దతుగా అచ్చంపేట పట్టణంలో రైతుదీక్ష**

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**






**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలనీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు డిమాండ్ చేశారు. రైతులకు మద్దతుగా నేడు అచ్చంపేట పట్టణంలోని అంబేడ్కర్ కూడలి వద్ద పార్టీ శ్రేణులతో కలిపి దీక్ష నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరిధ్యానం పంటకు రూ. 500 బోనస్, వ్యవసాయ కూలీలకు రూ.12000, ఎండిన పంటకు ఎకరాకు రూ.25000 వెంటనే చెల్లించి కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రైతులకు న్యాయం చేయాలని కోరారు ప్రాజెక్టులలో నీళ్లు ఉన్న రైతుల పంటలకు నీళ్లు ఇవ్వకుండా రైతులకు ద్రోహం చేస్తున్నారని, పంటలు ఎండిపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎడ్ల నర్సింహ గౌడ్. జెడ్పీటీసీ రాంబాబు.సింగిల్ విండో డైరెక్టర్ శంకర్. కౌన్సిలర్లు అంతటి శివ. తగరం శ్రీనివాసులు. మనూ పటేల్.పార్టీ నాయకులు వెంకటయ్య. శ్రీను. శివ. బాలరాజు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా బీటీ రణధీవే వర్ధంతి....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కార్మిక ఉద్యమ నాయకుడు బిటి రణధీవే వర్ధంతి సభ కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమానికి హాజరైన ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీటీ రణధీవే 1904లో మహారాష్ట్రలో జన్మించారన్నారు. ఆ రోజుల్లోనే ఉన్నత చదువు అభ్యసించిన బిటిఆర్ ముంబైలోని టెక్స్టైల్స్ మిల్లులో వేలాదిగా పనిచేస్తున్న కార్మికుల దుర్భర జీవితాలు చూసి వారి హక్కుల కోసం పనిచేశారన్నారు, భారత రైల్వే లో సంఘం నిర్మించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, మున్సిపల్ యూనియన్ కల్వకుర్తి కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, నిరంజన్ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మహేష్, ఉపాధ్యక్షులు అర్జున్, మైసమ్మ, వెంకటేష్, కృష్ణయ్య, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## వ్యవసాయంలో నూతన యాంత్రీకరణ పద్ధతిలో అధిక లాభాలు సాధించవచ్చు- ఖానాపూర్ గ్రామంలో రైతు సదస్సు



**బిజినాపల్లి మేజర్ న్యూస్ :** వ్యవసాయంలో నూతన యాంత్రికరణ పద్ధతిలో వ్యవసాయం సాగు చేస్తే అధిక లాభాలు సాధించవచ్చునని సహాయ పరిశోధన సంచాలకులు డాక్టర్ మల్లారెడ్డి అన్నారు శనివారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో పాలెం కేవీకే ఆధ్వర్యంలో రావే విద్యార్థులచేత వ్యవసాయ సదస్సును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వివిధ రకాల వ్యవసాయ ప్రదర్శనను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ అనుభవ కార్యక్రమం ద్వారా విద్యార్థినిలు చాలా విషయాలను ప్రత్యక్ష అధ్యయనం ద్వారా నేర్చుకొని భవిష్యత్తులో రైతులకు ఎంతో ఉపయోగపడతారని అన్నారు రావేపు విద్యార్థులు ఈ నాలుగు నెలలు మండలంలోని వివిధ గ్రామాలలో రైతులకు అవగాహన పెంపొందిస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పవతి కేవీ కే కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి 53 మంది రావే విద్యార్థులలో 173 మంది రైతులు శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు, బకాయిలు లేకుండా వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిపి కార్మికులతో కలిసి ఎంపీడీవో కార్యాలయం టైపిస్ట్ దేవా ప్రసన్న కుమార్ కు వినతిపత్రం అందజేశారు. కార్మికులకు ఇచ్చే చాలీచాలని వేతనాలు నెలల తరబడి ఇవ్వకుంటే వారు ఏమి తిని పనిచేస్తారని అన్నారు, తాండ్రలో ఐదు నెలలు, కురిమిద్ద నాలుగు నెలలు, జీడిపల్లి తండాలో ఆరు నెలలు, వెంకటాపూర్ లో ఆరు నెలలు వేతనాలు ఇవ్వాల్సి ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచి పెండింగ్లో ఉన్నటువంటి వేతనాలను కొన్ని గ్రామాలలో ఈ మధ్యలో వేశారని ఇంకా ఒకటి రెండు నెలలు బకాయి ఉన్నాయన్నారు, ప్రతి నెల పదో తారీకు లోపల వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు ఎంపీడీవో ఐడెంటి కార్డులు ఇవ్వాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మహేష్, శంకర్, ఉపాధ్యక్షులు బలమైసమ్మ, సహాయ కార్యదర్శి అర్జున్, వెంకటేష్, కృష్ణయ్య, మల్లేష్, హుస్సేన్, బాలయ్య, లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

## ఆశ్రమంలో అగ్నిప్రమాదం- భారీ ఆస్తి నష్టం





**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో జరిగిన రేకుల ఇంట్లో (ఆశ్రమం) జరిగిన అగ్ని ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం వాటిల్లింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని కొంతమంది వ్యక్తులు కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టడానికి రేకుల కప్పుతో ఇంటిని నిర్మించి ఓంకార అచల పీఠం దేవాలయ ఆశ్రమం నెలకొల్పారు. ఆశ్రమంలో ప్రతిరోజు భక్తి గీతాలతో భజన,కోలాటం సాధన చేస్తున్నారు. కాగా శనివారం ఆశ్రమంలో ప్రమాదవశాత్తు పెరిగిన అగ్ని ప్రమాదంలో అకస్మాత్తుగా మంటలు రేగడంతో ఇంట్లోని వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయిపోయింది. సంఘటన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వంట సామాగ్రి, బట్టలు, నిత్యవసర వస్తువులు, తిండిగింజలు, భక్తులు ,దాతలు ఇచ్చిన నగదు రూపాయలు,సంగీత వాయిద్య పరికరాలు తదితర వస్తువులు అగ్నికి పూర్తిగా బూడిద కాగా సుమారు ఒక లక్ష 50వేల రూపాయలు ఆస్తి నష్టం సంభవించిందని నిర్వాహకులు తెలిపారు .సంఘటన స్థలానికి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం వెళ్లి పరిశీలించారు. ఆశ్రమం నెలకొల్పి ఎంతోమందికి ఆశ్రయం కల్పించిన నిర్వాహకుల ఆశయం గొప్పదని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం అన్నారు. ఆశ్రమం పునర్నిర్మాణానికి తనవంతుగా ఆర్థిక సహాయము అందజేస్తానని భరోసా కల్పించారు.ఆశ్రమం నిర్వాహణకు ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు. సంఘటన స్థలానికి తాసిల్దార్ ఉమా, గిర్దావర్ అనిల్ కుమార్ వెళ్లి పరిశీలించి పంచనామా నిర్వహించారు.

సూర్య
www.suryaa.com



## శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల పరిధిలోని ఏదుల గ్రామంలో ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన ఆదివారం నుంచి తొమ్మిదో తేదీ వరకు నిర్వహించబడునని కార్యనిర్వాహకులు తెలిపారు 7న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జననం 8న వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం 9 న జీవ సమాధి నాటక ప్రదర్శన ఉంటుందని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కార్యనిర్వాహకులు కోరారు.

## అంగరంగ వైభవంగా భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు వాల్మీకి రామకృష్ణ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని బూత్ నెంబర్ 169 లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వాల్మీకి రామకృష్ణ మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఆదేశానుసారం టిఫిన్ బైటక్ కార్యక్రమం చేయడం జరిగింది. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో 400 సీట్లు గెలుపే లక్ష్యంగా బీజేపీ పార్టీ పనిచేస్తుంది.తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలు వస్తాయని నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేపీ కైవసం చేసుకుంటుందని మీ అమూల్యమైన ఓటును నరేంద్ర మోడీకి వేసి ఒక్కొక్కరూ 100 ఓట్లు వేయించేల ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ గౌడ్, వడ్డేపల్లి మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి బోయ వెంకటేశ్వర్లు, సంజన్న గౌడ్, కోశాధికారి రాజశేఖర్ గౌడ్, పైపాడు బూత్ అధ్యక్షులు బోయ శివ, ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, కె.క్రిష్ణ , సురేష్, కె. అశోక్, బోయ పరుశురాముడు, బోయ వేణు. బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలో తుక్కుగూడ జన జాతర సభకు కౌకుంట్ల కాంగ్రెస్ శ్రేణులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగే భారీ బహిరంగ సభకు కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు బయలుదేరారు. ఈ సందర్భంగా మండల, గ్రామ, అధ్యక్షులు ప్రభు, మరియు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రజలకు ధైర్యం వచ్చిందనీ, గత ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నారని, మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయడం జరుగుతుందని వారు అన్నారు. ఈ తుక్కుగూడ జన జాతర బహిరంగ సభ విజయవంతం కవడంతో పాటు, అత్యధిక పార్లమెంటు సీట్లు మావే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కొండన్న,రవి సాగర్, కన్మనూర్ లక్ష్మణ్ ,మహేష్, ప్రసాద్, రవీందర్ రెడ్డి, బేరి నాగన్న, జయన్న, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



**పానగల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఉపాధి హామీ కూలీలకు విద్యార్థులకు ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని అందుకోసం ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎండాకాలం వడదెబ్బతో అతి ప్రమాదకరమని జాగ్రత్తలతోనే నివారణ చేయొచ్చు అన్నారు, ఎండ తీవ్రతకు వడదెబ్బకు గురైతే వాంతులు, విరోచనాలు, కళ్ళు తిరగడం చెక్కరొచ్చినట్లు అవ్వటం లాంటి లక్షణాలు ఉంటాయని ఆ సందర్భంలో ఓఆర్ఎస్ తాగటం ద్వారా ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ప్రజలు పిల్లలు అవసరమైన మేరకు మాత్రమే బయటకు వెళ్లాలని, ఉపాధి హామీ కూలీలు పనిచేసే సందర్భంలో తలపై గుడ్డలు వేసుకుని పనిచేయాలని సూచించారు, కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ రాంచందర్, శ్రీలక్ష్మి, ఆశ కార్యకర్తలు, ప్రమీల, సంధ్య, చినమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి - జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓజా



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఏ ఒక్క గ్రామంలో తాగు నీటి సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి (రాష్ట్ర ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డ్ డైరెక్టర్ , కార్యదర్శి) శృతి ఓజా ఆదేశించారు.వేసవి కాలంలో తాగు నీటి సమస్య రాకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించగా వనపర్తి జిల్లాకు శృతి, ఓజా ఐ. ఎ.ఎస్ ను నియమించడం జరిగింది. ఇందులో భాగంగా శనివారం ప్రత్యేక అధికారి శృతి ఓజా వనపర్తి జిల్లాను సందర్శించి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి ఐ.డి.ఒ.సి ప్రజావాణి హాల్లో మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్లతో తాగు నీటి సరఫరా, సమస్యల పై సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో తాగునీటి డిమాండ్ ఎంత ఉంది, సప్లై ఎంత ఇస్తున్నాము అనే వివరాలను మిషన్ భగీరథ కార్యనిర్వహక ఇంజనీరును అడిగి తెలుసుకున్నారు. పైప్ లైన్ లీకేజీలు ఎక్కడ ఉండోద్దని, ఎస్.డి.ఎఫ్. ద్వారా మిషన్ భగీరథ కొరకు మంజూరు అయిన పనులు యుద్ధప్రాతిపదికన రెండు మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ బోరు బావులు, చేతి పంపులు అన్ని మరమ్మతులు చేయించారా లేదా అని ఎంపీడీవో లను ప్రశ్నించారు. ఎక్కడైనా హ్యాబిటేషన్ లో మిషన్ భగీరథ నుంచి నీటి కొరత ఏర్పడితే వెంటనే స్థానికంగా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని సూచించారు. మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకుల పై సరైన మూతలు ఉండే విధంగా నీటి కాలుష్యం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ముందుగా అన్ని చేతి పంపులు మరమ్మతులు చేయించి ఉంచాలని, వాటితో పాటు ప్రభుత్వ బోరుబావులు మరమ్మతులు చేయించి అవసరమైనప్పుడు తాగు నీటి సమస్య వచ్చినప్పుడు నీటి సరఫరా చేసే విధంగా చూసుకోవాలని సూచించారు. అవసరం అయితే ప్రైవేట్ వ్యక్తుల వ్యవసాయ బోరు బావులు సైతం లీజుకు మాట్లాడి సిద్ధంగా ఉంచుకోవాలని తెలియజేశారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని బోర్లు మరమ్మతులు చేయించారు వాటి ప్రస్తుత స్థితిగతులు ఎంటి అని అడిగి తెలుసుకున్నారు. వేసవిలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపాలిటీ వార్డుల్లో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేసుకొని సమస్యలను అధిగమించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి ఇంటికి సరిపడా తాగు నీరు, నాణ్యమైనది సరఫరా చేసేందుకు ఇప్పటికే జిల్లాస్థాయి అధికారులను మండలస్థాయి ప్రత్యేక అధికారులుగా మండల స్థాయి అధికారులను గ్రామ ప్రత్యేక అధికారులు గా నియమించడం జరిగిందని, వారు క్షేత్రస్థాయిలో పర్యటించి వేసవిలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ వనపర్తి జిల్లాలో తాగు నీటి సమస్య తలెత్తకుండా రెండు నెలల నుండి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన కార్యాచరణ ప్రణాళికను జిల్లా ప్రత్యేక అధికారిని కి వివరించారు. జిల్లాలో తాగునీటి సమస్యను అధిగమించడానికి జిల్లా యంత్రాంగం పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎస్. డి.ఎఫ్ పనులు మూడు రోజుల్లో పూర్తి చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. మే నెలలో తాగు నీటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ప్రతేక అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి వారికి మిషన్ భగీరథ నీరు వస్తుందా లేక స్థానిక బోరు నీరు వస్తుందా, నాణ్యమైన నీరు సరఫరా అవుతుందా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అనే వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ వివరిస్తూ జిల్లాలో తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు ఇప్పటివరకు చేపట్టిన పనులు, ముందస్తు ఏర్పాట్లను వివరించారు. తాగునీటి సమస్య ఎక్కడైనా వస్తే వెంటనే పరిష్కరించేందుకు వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, మిషన్ భగీరథ అధికారులు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు, ఏ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం

### - బిజెపి జెండా ఎగరవేసిన జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో బిజెపి జెండా ఎగరవేసిన జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ కోట్లాది భారతీయుల ఆకాంక్ష ను అనుక్షణం విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ పార్లమెంట్ 2సీట్ల తో మొదలై నేడు పూర్తి మెజార్టీ తో కేంద్రం లో దాదాపు అన్ని రాష్ట్రాల్లో ప్రజల ఆశీర్వాదం తో ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రపంచం లోనే అతిపెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ. శ్యామ ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై దిన్ దయళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మా మనవతవాదానికి కట్టుబడి సమాజం లో చివరి వ్యక్తి కి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ ఆచరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో విశ్వ గురువుగా నిలిపేందుకు భారతీయ జనతా పార్టీ ముందుకు వెళ్తుంది అన్నారు. అనంతరం గద్వాల పట్టణం లో డికె. బంగ్లా లో బిజెపి కార్యకర్తలతో టిఫిన్ బైటక్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామం ప్రతి ఒక్కరు కూడా ప్రధానమంత్రి మోడీ చేసినటువంటి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ కమలం పువ్వు గుర్తు మీద ప్రజలను ఓటు వేసే విధంగా పనిచేయాలని కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మన పార్లమెంటు అభ్యర్థి భరత్ ప్రసాద్ ని కమలం పువ్వు గుర్తు మీద ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు ,రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి వెంకట రాములు ,కౌన్సిలర్ రజక జయశ్రీ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, ఐటి సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,బిజెపి సీనియర్ నాయకులు అనిల్, జి తిరుమల్ యాదవ్, మోహన్, నరసింహ, ఓంకార్ ,కోట్ల విరేష్,శ్రీను, ఢిల్లీ వాలా క్రిష్ణ, అంజి, శంకర్, రాము తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయి అంబేద్కర్ వ్యాసరచన పోటీలకు విశేషంగా స్పందించిన విద్యార్థి లివిద్యార్థినీలు



**ఐజ మేజర్ న్యూస్ :** అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అయిజ పట్టణ అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అయిజ పట్టణం లోని కాకతీయ పాఠశాల యందు భారత రాజ్యాంగ నిర్మాత బోధిసత్వ బాబాసాహెబ్ డా. %దీ. =%. అంబేద్కర్ రాజ్యాంగ రచనలు అంశాల గురించి 8, 9, 10 తరగతి గల విద్యార్థులకు వ్యాసరచన పోటీని నిర్వహించడం జరిగింది. ఈ వ్యాసరచన పోటీలకు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో సుమారు 240 మంది పిల్లలు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఐజ అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు జరపడం వల్ల విద్యార్థుల్లో మహనీయుల జీవిత చరిత్ర రాజ్యాంగం గురించి అవగాహన పెంచుకొని వారిలో రాజ్యాంగ స్ఫూర్తిని పెంపొందించుకొని ఉత్తమమైన పౌరులుగా తయారవుతారని ఉత్సవ కమిటీత సభ్యులు మాట్లాడడం జరిగింది. పరీక్ష అయిపోయిన అనంతరం పాల్గొన్న విద్యార్థులకు కమిటీ సభ్యులు వారికీ చల్లటి కూల్ డ్రింక్స్ ఇచ్చి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబ్బన్న, లోకరాజు, బీసన్న, శ్రీకాంత్ , అంజనేయులు, ఆనంద్ రాజు ,ఇసాక్, రాజు సుధాకర్ , తదితరులు పాల్గొనడం జరిగింది.

## నర్సరీ తాగునీటి సమస్యలు పరిశీలించిన జిల్లా అధికారులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులంబ గద్వాల్ జిల్లా ఐజ మండలం సంకాపురం బింగిదొడ్డి గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పనులను నర్సరీలను, త్రాగునీటి సమస్యలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగ్ రావు పర్యవేక్షించడం జరిగింది. ఉపాధి హామీ పని జరిగే ప్రదేశంలో వర్క్ సైట్ ఫెసిలిటీస్ అనగా త్రాగునీటి సౌకర్యం, సేడ్ నెట్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉండేటట్లు చూసుకోవాలని చెప్పారు. ప్రతి వేజ్ సీకర్కి ప్రతిరోజు 300 రూపాయలు పడేటట్లు కొలతలు ఇచ్చి పని చేయించాలని ఆదేశించారు అదేవిధంగా పనికొచ్చిన ప్రతి జాబ్ కార్డ్ వంద రోజులు పూర్తి అయ్యేటట్లు ప్రతి కుటుంబానికి వంద రోజులలో 25 వేల నుంచి 30 వేల వరకు వేతనం వచ్చేటట్లు కొలతలు ఇచ్చి పని చేయించాలని చెప్పడం జరిగింది. సంకాపురం



గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పని జరిగే ప్రదేశంలో వర్క్ సైట్ ఫెసిలిటీస్ అన్ని ప్రొవైడ్ చేయడం జరిగింది అక్కడ జరుగుతున్న మట్టి కట్టలు పనిని చూసి మంచిగా చేయుచున్నారు అని డిఆర్డిఓ సంతోషం వ్యక్తం చేశారు. సంకాపురం గ్రామపంచాయతీలో తాగునీటి సమస్యల గురించి క్షేత్రస్థాయిలో డిఆర్డిఓ పర్యవేక్షించడం జరిగింది ఇట్టి సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటయ్య సార్, జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాస్ ఉపాధి హామీ ఏపీఓ రాజేష్ లాలు నాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు అశోక్ భాస్కర్ పంచాయతీ సెక్రటరీలు పాల్గొనడం జరిగినది.

## నిడ్జింత జెక్కంపల్లి చెరువును చిన్న కత్వ ను పరిశీలించిన ఇరిగేషన్ డిఈ కృష్ణమోహన్



**మద్దూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండలం నిడ్జింత గ్రామంలో జక్కంపల్లి చెరువు లీకేజీ ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాలతో కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డి గారి ఆదేశాల మేరకు శనివారం రోజు ఇరిగేషన్ అధికారులు చెరువుని పరిశీలించారు , అదేవిదంగా వాగు నుంచీ చెరువులోకి లిఫ్ట్ ఇరిగేషన్ చేయాలని రైతుల ఆదేశాల మేరకు అడగగా ఉన్నత అధికారులకు నివేదికలు పంపిస్తా మన్నారు. అదేవిధంగా గ్రామంలో చిన్నకత్వ సైడ్ వాల్ పడిపోగా దాని నిర్మాణం చేపడతామన్నారు, చిన్న కత్వను రైతుల ఆదేశానుసారము రెండు ఫీట్లు ఎత్తు లేపమని అడగగా ఉన్నత అధికారులకు నివేదికలు పంపించి త్వరలో ఈ పనులు పూర్తి చేస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ శ్రీధర్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కెద్రంతోపాటు వివిధ గ్రామాలలో శనివారం మండల ఎంపీడీవో శ్రీధర్ జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించి అనంతరం కూలీలకు ఓ ఆరెస్ ప్యాక్యట్లు అందించి వారితో పనుల విషయంపై మాట్లాడం జరిగింది అనంతరం వత్తుగుండ్ల గ్రామంలో ఒంద్రుమట్టి తరలింపు పనులను అక్కడున్న పిల్డు అసిస్టెంట్ మానిక్యప్ప ను అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పసుపుల గ్రామం కు చెందిన ఎరుకలి చెన్నప్ప వ్యక్తి ఆ గ్రామంలో పిడిఎస్ బియ్యం సేకరించి ఆటోలో మరికల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి డిటికాలప్ప పంచనామ నిర్వహించి ఎరుకలి చెన్నప్ప పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని హెడ్ కానిస్టేబుల్ శర్మ తెలిపారు.

## నేడు గోకుల్ నగర్ సబ్ స్టేశన్ పరిదిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ అంతరాయం



**మద్దూరు మేజర్ న్యూస్ :** కొత్తపల్లి మండల పరిధిలోని గోకుల్ నగర్ సబ్ స్టేషన్ లో మరమత్తుల కారణంగ నేడు తేదీ 7/4/2024 నాడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్నట్లు సబ్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామల వినియోగ దారులు,రైతులు సిబ్బందికి సహక రించాలని ఏ ఈ కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.

## అక్రమ మద్యం పట్టివేత

**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం అప్పంపల్లి గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి అనే వ్యక్తి అక్రమ మద్యం తరలిస్తున్న తరుణంలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మరికల్ మండల కేంద్రం నుంచి అప్పంపల్లి గ్రామానికి తరలిస్తున్న సమయంలో మరికల్ పోలీసులు పట్టుకొని విచారించగా సుమారుగా వాటి విలువ 3,500 ఉంటుందని అట్టి మద్యం సీజ్ చేసి తిరుపతిరెడ్డి పై కేసు నమోదు చేయడం జరిగిందని హెడ్ కానిస్టేబుల్ శర్మ తెలిపారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు బిజెపి శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు ఇంటిపై బిజెపి జెండాను ఎగురవేశారు. ఆనంతరం రాష్ట్ర పిలుపు మేరకు టిఫిన్ బైటక్ నిర్వహించి పార్టీ సంబంధించిన అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీనివాసులు,జిల్లా ఉపాధ్యక్షులు సోమ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో పాలమూరు బిజెపి అభ్యర్థి డికె అరుణమ్మ ను అత్యధిక మెజారిటీతో గెలుపించెందుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుపొంది కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, నియోజకవర్గం ఇంచార్జి కర్నె స్వామి, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప,బాల్ రెడ్డి, నర్సింహారెడ్డి, ఎంపీటీసీ బలరాం రెడ్డి,మాజీ సర్పంచ్ హన్మంత్రాయ, మోహన్ కుమార్,బూత్ అద్యక్షులు బసవలింగ,రవి గౌడ్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సాదా సీదాగా సర్వసభ్య సమావేశం



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల సర్వసభ్య సమావేశం మండల కేంద్రంలోని యంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో సాదా సీదాగా ముగిసింది.ఈ సందర్భంగా యంపీపీ అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు మండల స్పెషల్ ఆఫీసర్ పద్మ యంపీడీఓ శ్రీనివాస్ వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ ఎస్సై అభిషేక్ రెడ్డి ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాజరాజేశ్వరీ, విద్యుత్ ఏఈ సంతోష్ ఏపీఓ జ్యోతి యంపీటీసీలు తులసి రాం నాయక్ రామచంద్రయ్య భాగ్యశ్రీనర్సిములు వీరసింహారెడ్డి జ్యోతి గోపాల్ గోపికృష్ణ కో ఆప్షన్ తాహెర్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్ లు హాజరై సంబంధించిన సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా త్రాగునీరు, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.ఉపాది హామీ పథకం ద్వారా కూలీలకు సరైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.రైతులు పండించే పంటలు, రైతు బంధు భీమా వ్యవసాయ సంబంధిత సమస్యలపై చర్చించారు.అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం గురించి,బాల్య వివాహాల గురించి ఐసీడీఎస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ద్వారా సంబంధించిన సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు కృషి చేయాలని తెలిపారు.కొన్ని గ్రామ పంచాయతీలలో పనిచేసే కార్మికులకు వేతనాలు కూడా ఇవ్వలేకపోతున్నామని పంచాయతీ కార్యదర్శులు సభ దృష్టికి తీసుకెళ్లారు.యంపీడీఓ స్పందించి ప్రత్యామ్నాయ నిధుల కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## అనగారిన వర్గాల సామాజిక ఆర్థిక సమానత్వమే నాలక్ష్యం

### - బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**బిజినాపల్లి మేజర్ న్యూస్ :** అన్ని వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక సమానత్వమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజక వర్గ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం దళిత నాయకుడు మంగి విజయ్ ఇంట్లో వివిధ మండలాలకు చెందిన దళిత సంఘాల నాయకులతో సమావేశమై మాట్లాడారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో ఎస్సీ సామాజిక వర్గం ఓటర్లు 4 లక్షల మంది ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గానికి ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించకుండా మాదిగలను అవమానం చేసిందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. 2015లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వా నికి పంపిందని గుర్తు చేశారు. ఎస్సీలను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే వాడుకుంటున్నాయని, ఎస్సీ వర్గీకరణ చేస్తే మరోసారి ఎన్నికల్లో క్షేత్ర స్థాయిలో పనిచేసే కార్యకర్తలు కాని, జెండాలు మోసే వారు కాని ఉండరన్న స్వార్థంతోనే చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీసామాజిక వర్గాల నాయకులు, యువకులు, ఉద్యోగులు, మహిళలు చైతన్యం కావాలని కోరారు. ప్రతి ఒక్కరు తామే ఎంపీ అభ్యర్థిగా ఇంటింటికి తిరిగి ఓటు అభ్యర్థించాలని కోరారు. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తున్నారో అలాగే తెలంగాణ నుంచి బీఆర్ఎస్ ఎంపీలు ఎక్కువ మంది గెలుపొంది రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ సవరణ చేసి మన రాష్ట్రంలో కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు పొందేందుకు పోరాటం సాధించుకుందామని అన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మంగి విజయ్, కొత్తపల్లి కుమార్, జోగు ప్రదీప్, ఐతోలు లక్ష్మయ్య, కాశన్న, చెన్నయ్య, విజయ్ కాంత్, లేట్ల అశోక్, డప్పు లక్ష్మణ్, ఊశన్న, శ్రీశైలం, పరుశరాములు ఉన్నారు.

## ప్రభుత్వ హామీలను అమలు చెయ్యాలి!

### - బి.ఆర్.ఎస్. జిల్లా అధ్యక్షులు శ్రీ. యస్. రాజేందర్ రెడ్డి డిమాండ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోనీ స్థానిక జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు శ్రీ. యస్.రాజేందర్ రెడ్డి స్థానిక మున్సిపల్ పార్క్ (ధర్నాచౌక్)లో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈరోజు ధర్నా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. “అసెంబ్లీ ఎన్నికల్లో రైతుభరోసా పేరిట కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్కహామీని నిలబెట్టుకోలేదు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చి 4 నెలలు అవుతున్నా హామీలను అమలు చేయకపోగా, రైతులను ఇష్టారీతిగా అవమానాలకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.రైతుబంధు విడుదలలో జాప్యం, కరెంట్ కోతలు, ధాన్యానికి 500 రూపాయల బోనస్ హామీ ఇచ్చి నిలబెట్టుకోకపోవటమే కాకుండా కాంగ్రెస్ అనాలోచిత చర్యలతో 209 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు” అని బీఆర్ఎస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ అన్ని జిల్లాల్లో రైతు దీక్షలు చేయనున్నది. పార్టీ శ్రేణులు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు రైతుదీక్షలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం రైతులకు సకాలంలో రైతు బంధు, రైతు భీమా, వారికి బోనస్ లు ఇవ్వాలని యస్.రాజేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ధర్నాలో పాల్గొన్నారు.

## శక్తివంత మైన ప్రక్రియ కవిత్వం





పాలమూరు మేజర్ న్యూస్ : అన్ని భావాల్ని ప్రభావవంతంగా వ్యక్తీకరించే శక్తివంత ప్రక్రియ కవిత్వమని ప్రముఖ కవి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా.నాయికంటి నరసింహ శర్మ అన్నారు. తెలంగాణ సాహితి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వాగ్దేవి జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన శ్రీ క్రోధి సంవత్సర ఉగాది కవి సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. సమాజ మార్పులో కవిత్వ పాత్ర, ఉగాది విశిష్టతను వివరించారు. ఆ ఆత్మీయ అతిథిగా పాల్గొన్న వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకటరెడ్డి మాట్లాడుతూ స్వార్థం లేని నవ సమాజ నిర్మాణం కోసం కవులు తమ రచనల ద్వారా కృషి చేయాలని కోరారు. తెలంగాణ సాహితి సలహాదారులు, ప్రముఖ కవి టి. భాస్కరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కవి సమ్మేలనాన్ని కొప్పోలు యాదయ్య నిర్వహించగా, ఉమ్మడి జిల్లా నుంచి వచ్చిన 56మంది కవులు తమ కవితలను వినిపించారు. అనంతరం పాల్గొన్న కవులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్దన, జిల్లా అధ్యక్షులు ఖాజా మైనద్దిన్, ప్రచార కార్యదర్శి ఆర్. ప్రమోద్ కుమార్, పలువురు సీనియర్ కవుల పాల్గొన్నారు.

## చలో తుక్కుగూడ జన జాతర సభకు కాంగ్రెస్ శ్రేణులు.




**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగే భారీ బహిరంగ సభకు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రజలకు ధైర్యం వచ్చింది అని గత ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నారు అని మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయడం జరిగుతుందని అని అన్నారు. బహిరంగ సభ విజయవంతం అవడంతో పాటు అత్యధిక పార్లమెంటు సీట్లు మావే అని అన్నారు.

# నేడే ఉగాది కవి సమ్మేళనం

**పాలమూరు మేజర్ న్యూస్ :** శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని లుంబిని పాఠశాల, పాలమూరు సాహితి ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని పాలమూరు సాహితి అధ్యక్షుడు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలో గల టీచర్స్ కాలనీ లుంబిని పాఠశాలలో జరిగే ఈ కవిసమ్మేళనానికి కవులు, సాహితీ అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మెమెంటో బహూకరించనున్నట్లు తెలిపారు.

### పార్లమెంట్ కాంగ్రెస్ మైనార్టీ కోఇన్ ఛార్జి గా పీర్ మహ్మద్ సాధిక్



**పాలమూరు మేజర్ న్యూస్ :** రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్టా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం మహబూబ్నగర్ పార్లమెంట్ కో-ఇన్ చార్జి గా జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు పీర్ మహ్మద్ సాధిక్ నియమితులయ్యారు. ఈ మేరకు అలిండియా కాంగ్రెస్ మైనార్టీ విభాగం వైస్ చైర్మన్, తెలంగాణ ఇన్చార్జీ ఫర్హాన్ అజ్మి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పీర్ మహ్మద్ సాధిక్ 25 ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం అయన టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర కన్వీనర్ వ్యవహరిస్తున్నారు. పీర్ సాధిక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్లమెంట్ కో-ఇన్ చార్జి గా నియామకం చేసిన ఆలిండియా చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ ఘరి, వైస్ చైర్మన్ ఫర్హాన్ అజ్మి, రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

### బొడ్రాయి ఉత్సవాలకు లక్ష రూపాయల విరాళం ఇచ్చిన కొల్లూరు రాజు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని కొల్లూరు ఉమ్మడి గ్రామపంచాయతీలో కేశవరావు పల్లి గ్రామం లో బొడ్రాయి ఉత్సవాలకు మరియు నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయం ప్రారంభోత్సవానికి కొల్లూరు రాజు తన వంతుగా హనుమాన్ విగ్రహానికి వెండి ఆభరణాల కొరకు లక్ష వెయ్యి 101000 రూపాయలను విరాళముగా కేశవ్ పల్లి గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతల ఆరాధన గ్రామ ప్రజల క్షేమం కోసం అని అన్నారు. గ్రామ దేవతల ఆరాధన ప్రతి ఏటా ఎంతో అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవరావు పల్లి గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన కె.బి.ఆర్ గౌడ్



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన సుంత్ర మొని నాగరాజు దంపతులకు నూతన గృహం నిర్మించుకొనుటకు ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేబీఆర్ గౌడ్. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శివకుమార్, బాలస్వామి, బాలరాజు, మేస్త్రి బుచ్చన్న, శివన్న, నారాయణ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న మోదీ పూర్ గ్రామపంచాయతీ లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉన్న స్వామివారిని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీధర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు గ్రామస్తులు ఉగాది సందర్భంగా ఆంజనేయ స్వామికి ప్రతి ఏటా ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా గ్రామ సమీపంలో ఉన్న చెరువు నుంచి జల్ది బిందె ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించి స్వామి వారి దగ్గర చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రమేష్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, గ్రామస్తులు సత్యనారాయణ ,ఆంజనేయులు, గోవిందు ,రామకృష్ణ, శ్రీనివాసులు, శ్రీకృష్ణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## "తొల్త ముద్దెర" కవితాసంపుటి ఆవిష్కరణ




**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎం.వి.ఎస్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థిని వల్లెకి శిరీష రచించిన "తొల్త ముద్దెర" కవితాసంపుటిని శనివారం కళాశాల ఆడిటోరియంలో ప్రముఖ కవి ఉదయమిత్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే శిరీష కవితారచన చేయడం అభినందనీయం అని,విభిన్నమైన వస్తువులను తీసుకుని రాసిన కవితలు ఆలోచింపజేస్తాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పద్మావతి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు కవిత్వం రాయడం, వారిని ప్రోత్సహిస్తున్న అధ్యాపకులను అభినందించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎం.వి.ఎస్. డిగ్రీ కళాశాల నుంచి ఎంతోమంది కవులు ఉద్భవించారన్నారు. తొలి అడుగుతోనే శిరీష చక్కటి కవిత్వం ఆవిష్కరించిందన్నారు. విశిష్ట అతిథి డాక్టర్ బి.వెంకటయ్య మాట్లాడుతూ తన చుట్టూ ఉన్న సమాజాన్ని తనదైన శైలిలో శిరీష కవిత్వీకరించిందన్నారు. మరో విశిష్ట అతిథి డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ కవిత్వం సమకాలీన సమాజాన్ని ప్రతిబింబించాలన్నారు. కవిత్వం ఏది రాసినా సజీవంగా ఉండాలన్నారు. ఆత్మీయ అతిథి, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత తగుళ్ళ గోపాల్ మాట్లాడుతూ శిరీష చక్కటి పాలమూరు మాండలికంలో కదిలించే కవిత్వం రాసిందన్నారు. యువకవి కె.పి.లక్ష్మీనరసింహ మాట్లాడుతూ సరళమైన పదాలతోనే చిక్కటి కవిత్వం రాసిన శిరీషను అభినందించారు. మరో యువకవి బోల యాదయ్య పుస్తక సమీక్ష చేస్తూ శిరీష కవితారచనలో విభిన్న అంశాలు కనిపిస్తాయన్నారు. సమాజంలో జరుగుతున్న విషయాలను కవిత్వీకరించిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ లక్ష్మయ్య, డాక్టర్ సి. నరసింహులు, డాక్టర్ బూర్గుల స్వరూప, గోవిందు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

### - దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి




**దేవరకద్ర ( కౌకుంట్ల )మేజర్ న్యూస్:** రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన బిఆర్ఎస్ రైతు దీక్షలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ ఇచ్చినటువంటి హామీలు రెండు లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు 15 వేలు, వడ్లకు మక్కలకు 500 రూపాయలు బోనస్, రైతు కూలీలకు 12 వేల రూపాయలు కౌలు రైతులకు 15000 ఇస్తామని చెప్పిన హామీలలో ఏ ఒక్కటి అమలు కాలేదని అన్నారు. కరెంటు లేక నీరు లేక పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25వేల నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చిందని అన్నారు. మొద్దు ప్రభుత్వాన్ని నిద్ర లేపడానికి రైతు దీక్షలు చేస్తున్నామని అన్నారు. వందరోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారని, వారి కుటుంబాలను ఏ మంత్రి గాని, ఏ ఎమ్మెల్యే గాని పరామర్శించడం లేదని అన్నారు. ఎండిన పంట పొలాలను చూడడానికి కూడా రావడం లేదని కరెంటు లేక నీళ్లు లేక కన్నీళ్లే మిగిలాయని అన్నారు. చనిపోయిన రైతుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం వెంటనే చెల్లించాలని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతులకు మేలు చేసేదాకా బిఆర్ఎస్ పోరాడుతుందని ,రైతులు ధైర్యంగా ఉండాలని ఎవరు ఆత్మహత్య చేసుకోవద్దు మీకు అండగా మేము ఉంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, దేవరకద్ర ఎంపీపీ రమా శ్రీకాంత్ యాదవ్, జడ్పిటిసి అన్నపూర్ణ శ్రీకాంత్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి, శ్రీకాంత్ యాదవ్, జితేందర్ రెడ్డి, దోకుర్ నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ కిష్టన్న, వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి, కేబీఆర్ గౌడ్, కౌకుంట్ల మండల గ్రామ, బిఆర్ఎస్ అధ్యక్షులు శివకుమార్, తిరుపతిరెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ నూతన కార్యవర్గం ఎన్నిక





**మహబుబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎస్ఎఫ్ఐ మహబూబ్ నగర్ జిల్లా నూతన కమిటీని శనివారం ఎన్నుకొన్నారు. తెలంగాణ చౌరస్తా రెడ్ క్రాస్ బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన జిల్లా మహాసభ విజయ వంతంగా ముగిసింది. అనంతరం 19 మందితో ఏర్పడిన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భరత్, కార్యదర్శిగా ప్రశాంత్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, విద్యా రంగంలోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పాటైన మండల కేంద్రలల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు. జిల్లాలో విద్యార్థుల వసతి గృహ అద్దె భవనాల్లో కొనసాగుతు న్నాయని అన్నారు. వీటికి సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా రంగంలోని సమస్యలు పరిష్కరించక పోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులుగా ఈశ్వర్.మహేష్,రాధిక సహాయ కార్యదర్శిలుగా నందు, శ్రీనాథ్ కమిటీ సభ్యులుగా రమాదేవి. సాయి, ఆంజనేయులు, అజయ్, కార్తిక్, ప్రసన్న జీవన్.లను ఎన్నుకున్నారు.

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాషా అధ్యక్షతన, హెల్త్ క్లబ్ వారి ఆధ్వర్యంలో " ప్రపంచ ఆరోగ్య దినోత్సవం " ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క థమ్ 11 మన ఆరోగ్యం, మన హక్కు". అనే అంశం పై కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఆరోక్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని, జీవనశైలి వ్యాధులు, హార్మోన్ల అసమానతలు వల్ల కలిగే అనర్థాలను ముందు జాగ్రత్తగా హెల్త్ చెకప్ ద్వారా గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే సమతుల ఆహారం, సరైన నిద్ర, సరైన వ్యాయామం, యోగద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. కళాశాల హెల్త్ క్లబ్ ద్వారా అవగాహన పొందిన విద్యార్థులు గ్రామాలలో నిరక్షరాస్యులకు, ప్రభుత్వ స్కూల్లో చదివే విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి మెడికల్ ఆఫీసర్, గద్వాల డాక్టర్. రాధిక మాట్లాడుతూ.. మానవుడు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు వ్యాయామం, ఆరోగ్య కరమైన ఆహారం అనగా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన, సమృద్ధిగా ఉన్న సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి నాణ్యమైన నిద్ర అవసరం, ఒత్తిడి నిర్వాహణ, మద్యం, పొగాకు వాడకాన్ని నివారించడం, రెగ్యులర్ హెల్త్ స్క్రినింగ్, హెల్త్ స్టడీ మొదలైన విషయాలను సమగ్రమంగా వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు కృష్ణమూర్తి, డాక్టర్ వెంకటేశ్వరమ్మ, హరినాథ్, ఎల్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలకు ఏర్పాట్లు చేయండి.

### - అదనపు కలెక్టర్ మయంక్ మిట్టల్



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ మరియు ఇంటర్ పరీక్షలు ఈ నెల 25.04.2024 నుండి ప్రారంభం కానున్న సందర్భంలో జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ లో లైన్ డిపార్ట్మెంట్ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోవు ఓపెన్ స్కూల్ ఎస్ ఎస్ సి/ ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో మూడు ఎస్ ఎస్ సి కి సెంటర్,750 మంది విద్యార్థులు మరియు ఇంటర్ కు నాలుగు సెంటర్లు,1178 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని, డి టి ఓ యాదగిరి,విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, ఎ సి జి ఈ రమేష్, వైద్యశాఖ అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేసి నరేంద్ర మోడీ పాలనను కొనసాగించాలి -కొండా సంగీత రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 6, 2024: నరేంద్ర మోడీ పాలనను మరోసారి కొనసాగించేందుకు దేశ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు కొండా సంగీత రెడ్డి. చేవెళ్ల బిజెపి అభ్యర్థి, తన భర్త కొండా విశ్వేశ్వర్ రెడ్డిగెలువుని కాంక్షిస్తూ ఆమె శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఐటీ ఉద్యోగుల ఆధ్వర్యంలో హాఫీజ్ పేట్ లోని సాయి రాం టవర్స్ గేటెడ్ కమ్యూనిటీలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగీత రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి మాత్రమే దక్కుతుందన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి అందరికీ సుపరిచితులని అందరి సమస్యలు తెలిసినవారని ఆయన గెలిపించడం ద్వారా అయ్యా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సంగీత రెడ్డి తెలిపారు. ఎలక్షన్ డే ని హాలిడే గా కాకుండా దేశ భవిష్యత్తును మార్చే అద్భుతమైన సందర్భంగా గుర్తించాలని ఆమె పిలుపునిచ్చారు మే 13వ తేదీన పట్టణ ప్రజలంతా తరలి వచ్చి బిజెపి పార్టీకి ఓటు వేయాలని సంగీత రెడ్డి కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్షన్ క్యాంపెన్లో పాంప్లెంట్లని వినియోగించడం లేదని ఆమె తెలిపారు. క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా బిజెపి మేనిఫెస్టో, విధి విధానాలు, అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవచ్చని సంగీత రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటి ఫోరం నాయకులు సుధాకర్, ప్రసాద్ తోపాటు పెద్ద సంఖ్యలో ఐటి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి సంబంధించిన బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 10 వ తేదీన సాహెబ్‌నగర్‌లో మెగా రక్త దాన శిబిరం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతలసేమియా బాధితుల కోసం మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ కళ్యాణ మండపంలో మెగా రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త చేపూరి శంకరయ్య తెలిపారు. ఈనెల 10వ తేదీన బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్న ఈ రక్త దాన శిబిరం కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి అతిథులుగా ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనస భ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, హై కోర్టు విశ్రాంత న్యాయ మూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్, శాసనమండలి సభ్యులు గోరటి వెంకన్న, టి. పిసిసి ప్రచార కమిటి ఛైర్మన్ మధు యాష్కిగౌడ్, స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా ఛైర్మన్ ఎస్. నరసింహారెడ్డి, జాతీయ మాల మహనాడు అధ్యక్షులు జి. చెన్నయ్య, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పోరేటర్ కందికంటి ప్రేమ్‌నాద్‌గౌడ్, ఆకృతి ఛైర్మన్ ఆకృతి సుధాకర్, ప్రొఫెసర్ కోయి సత్యనారాయణలతో పాటు ఇతర ప్రముఖులు, పెద్దలు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడంద్వారా ఆపదలో ఉన్న మరో ప్రాణాన్ని కాపాడే ప్రాణదాతలు కావాలని ఈ సందర్భంగా శంకరయ్య విజ్ఞప్తి చేశారు.

# వనస్థలిపురంలో బిజెపి ఆవిర్భావ వేడుకలు

### కాలనీ వాసులతో టిఫిన్ బైఠక్ కార్యక్రమం

### పార్టీ జెండా ఆవిష్కరించిన కార్పోరేటర్ రాగుల, సామ రంగారెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎఫ్‌సిఐ కాలనీలో కాలనీ వాసులతో కలిసి టిఫిన్ బైఠక్ కార్యక్రమం జరిగింది. అనంతరం బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డితో కలిసి కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు నూతి శ్రీనివాస్, చిన్నయాదవ్, భార్గవ్ తేజ, ఆర్మీ వెంకన్న, రాజేష్, మధు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్, మీర్పేట్ హెచ్ బి కాలనీ పరిధిలో నోమ బస్ స్టాప్ వద్ద చలివేంద్రం ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాజీ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు గుండారపు శ్రీనివాస్ రెడ్డి. లు పాల్గొని ప్రారంభించారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ముస్కె సరస్వతి యాదవ్ జ్ఞాపకార్థంకంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో దాత రాజమౌళి యాదవ్ సమక్షంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కార్పొరేటర్ గోల్లురి అంజయ్య, ఎనుముల మహేష్, వాసు గౌడ్, యాదవ సంఘం అధ్యక్షులు అల్లాడి కృష్ణ యాదవ్, పల్లె కుమార్ యాదవ్, గడ్డం కృష్ణ యాదవ్, మల్లేష్ యాదవ్, సూరం రాజేష్ మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ జన జాతరకు భారీగా తరలిన ఎల్బీనగర్ కాంగ్రెస్

## జెండా ఊపి బస్సులను ప్రారంభించిన మధు యాష్కి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతుక్కుగూడలో నిర్వహించిన జన జాతర సభకు ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సభకు తరలి వెళ్లే బస్సులను టి పిసిసి ప్రచార కమిటి ఛైర్మన్ మధు యాష్కి గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. దేశంలోని అన్ని వర్గాలకు న్యాయంచేయాలన్న లక్ష్యంతో పంచ న్యాయం పేరుతో కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో విడుదల చేస్తుందని ఈ సందర్భంగా యాష్కి తెలిపారు. మహిళలు, యువత, రైతులు, కార్మికులకు న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ మెనిఫెస్టోలోని ప్రధాన అంశాలని ఆయన వివరించారు.



కాప్రా, మేజర్ న్యూస్.. చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం నిర్వహించిన సమావేశం లో బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ వారితోపాటు రైల్వే బోర్డు సభ్యులు . లక్ష్మణ్ గౌడ్, డి నాదం, కొమ్ము నర్సింగరావు, చల్లా ప్రభాకర్, నాగమణి ★,పోతగాని గోపాల్ గౌడ్, రాంపద్రీప్ తాళ్ల ఆనంద్ గౌడ్, రేగొండ వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు ఉన్నారు.

# టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ యూనియన్ కార్యాలయ అటెండర్‌కు ఆర్థిక సహాయం అందజేసిన ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి గృహకల్పలోని టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా యూనియన్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ లతీఫ్ ఆడ పిల్ల ఉన్నత చదువులకు కావల్సిన ఆర్థిక సహాయాన్ని శనివారం జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ వెంటనే స్పందించి, అటెండర్‌కు చెక్కు రూపంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం ఎస్.ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ సమాజంలో మధ్య తరగతి కుటుంబాలు ఆర్థిక పరిస్థితులు బాగోలేకపోవడంవల్ల ఆడ పిల్లలు ఉన్నత చదువుకోలేకపోతున్నారని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. తన తల్లిదండ్రుల పేరుమీద తనకు తోచినంత మేరకు అటెండర్ మహ్మద్ షఫీ కూతురు ఉన్నత చ దువుకు కావల్సిన ఆర్థిక సహాయాన్ని అందించినందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ ఇలాంటి కార్యక్రమాలను చేపట్టేందుకు మానవతావాదులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీసీతారాముల కళ్యాణ ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన సూర్యవంశీ అరె కటిక సంఘం ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జియాగూడ మల్లన్న గుడి సమీపంలోగల ఏ.కె. భవన్‌లో ప్రతి ఏటా శ్రీరామ నవమి పండుగ రోజున జియాగూడ అరె కటిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే "శ్రీసీతారాముల కళ్యాణ ఉత్సవం"కు సంబంధించిన పోస్టర్‌ను శనివారం రాత్రి ఏ.కె. భవన్‌లో లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ.కె. ట్రస్ట్ ఛైర్మన్ కె. దివాకర్‌లాల్, ప్రధాన కార్యదర్శి ఎం. గురుదాస్,కె. సుభాష్, జి. జ్ఞానేశ్వర్,కె.ఎన్.యాదగిరిరావు,గడ్డం రాజేష్, వి. హరిలాల్,ఎం. రాఘవేందర్,జి.నరేష్‌లు పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## గన్‌ఫౌండ్రి డివిజన్‌లో పర్యటించిన బి.జె.పి.హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి కె. మాధవి లత



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః బి.జె.పి.హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థి కె. మాధవిలత శనివారం గన్‌ఫౌండ్రి డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె గోషామహల్ నియోజకవర్గం సీనియర్ నేతలతో,స్థానిక నేతలతోకల్సి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె బి.జె.పి. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు.

## అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలలు కళాశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

### డి ఐ ఈ ఓ,డి ఈ ఓ స్పందించాలి పాలమూరు ఎబివిపి జిల్లా కన్వీనర్ సతీష్




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాలమూరు జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ, పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉన్నటు కొన్ని ప్రైవేటు కళాశాలలు మరియు పాఠశాలలు వేసవి సెలవుల్లో కూడా అదనపు తరగతుల పేరుతో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాసిన విద్యార్థులకు ఇప్పుడు ఇంటర్మీడియట్ సెకండియర్ క్లాసులు చెప్పడం, 9వ,తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఇప్పుడే 10వ తరగతి అదనపు తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. అంతే కాకుండా ఇప్పటి నుండే విద్యార్థుల కు, తల్లిదండ్రులకు మొదటి టర్మ్ ఫీజు కట్టాలని చెప్పడం ఫీజుల కోసం ఒత్తిడి చేయడం జరుగుతుందని, దీని ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారుఅని , వేసవి సెలవుల్లో కూడా విద్యార్థులను తీవ్ర చదువుల ఒత్తిడికి గురి చేస్తున్నారని జిల్లా కన్వీనర్ సతీష్ మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది యాజమాన్యాలు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని దీనిపై ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ఫీజు నియంత్రణ చేసే విధంగా యజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అనుమతి లేకుండా అదనపు తరగతులు నడుపుతున్న కళాశాలలు,పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ, గణేష్, వంశీ, బలరాం,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పీ యూ లో ఏప్రిల్ 23 న జాతీయ సదస్సు - వీసీ లక్ష్మి కాంత్ రాథోడ్



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ లో వృక్ష శాస్త్ర విభాగం అద్వర్యంలో ఏప్రిల్ 23 న ఒకరోజు జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్టు ఉపకులపతి లక్ష్మీకాంత్ రాథోడ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. లైబ్రరీ ఆడిటోరియంలో కార్యక్రమ బ్రోచర్ని విడుదల చేశారు. ఈ సదస్సుకు ప్రధాన వక్త గా ప్రొ కె. శైలజ, బోటనీ విభాగం, ఓయూ హాజరు కానున్నారని, అంతరించి పోతున్న వృక్షజాతి ఏ విధంగా సంరక్షణ చెయ్యాలి అనే విషయాలు చర్చిస్తారని, విద్యార్థులు, స్కాలర్స్ ఉపయోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ మధుసూదన్ రెడ్డి, కన్వీనర్ హెడ్ డా జె. కె. పుష్పలత, డా అర్జున్ కుమార్, డా జిమ్మి కార్టన్, పీఆర్ ఓ డా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం - మాజీ ఎమ్మెల్యే డా. సి. లక్ష్మా రెడ్డి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చడం అభినందనీయం అని మాజీ ఎమ్మెల్యే . సి. లక్ష్మా రెడ్డి అన్నారు. కీర్తిశేషులు కోనేటి జంగమ్మ, కోనేటి నారాయణల జ్ఞాపకార్థం జడ్చర్ల మున్సిపాలిటీ 14వ వార్డు త్రిశూల్ నగర్ లో స్థానిక కౌన్సిలర్ కోనేటి పుష్పలత, నరసింహులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మాజీ మంత్రి, డాక్టర్ సి లక్ష్మారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య , సింగిల్ విండో డైరెక్టర్ మంగమ్మ, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరమటయ్య, మురళీ, సత్యం, శ్రీను, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. పంక్తి భోజనం, జెండా ఆవిష్కరణ



**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్ :** బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేంద్ర పార్టీ పిలుపు మేరకు తమ తమ బూత్ లలో తమ ఇంటి నుండి తెచ్చుకున్న టిఫిన్లతో పంక్తి భోజనం చేయాలని పిలుపునివ్వడం ద్వారా నారాయణ పేట జిల్లా కేంద్రంలో 16 వార్డులోని బూత్ నంబర్ 137 లో బిజెవైయం జిల్లా ఉపాధయక్షుడు కమలాపురం శ్రీనివాస్ బిజెపి పార్టీ కార్యకర్తలతో కలిసి పంక్తి భోజనం చేశారు. అంతకు ముందు జిల్లా కేంద్ర పార్టీ ఆఫీస్ దగ్గర జెండా ఎగురవేశారు. ఇట్టి కార్యక్రమం లో భాగంగా సీనియర్ నాయకులు నాగురావు నామాజి, జిల్లా అధ్యక్షులు ప్రగడకుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్ , నియోజకవర్గ ఇన్చార్జి రథంగా పాండు రెడ్డి , పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య ప్రధాన కార్యదర్శి అప్పిరెడ్డిపల్లి రాము బీజేవైఎం అధ్యక్షుడు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అమర్ రాజా బ్యాటరీ గిగా ప్రాజెక్ట్ పనులను వెంటనే ఆపాలి

- బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్
- కలెక్టర్ రవి నాయక్ కు వినతిపత్రం సమర్పించిన బీసీ సమాజ్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని స్థానిక 4 వార్డ్ దివిటిపల్లి, ఎదిర సమీప ప్రాంతంలో అమర్ రాజా బ్యాటరీ గిగా ప్రాజెక్ట్ వెంటనే ఆపాలని ఆదివారం బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ సాగర్ ఆధ్వర్యంలో కలెక్టర్ రవి నాయక్ కు వినతిపత్రం అందజేశారు. గత కొంత కాలంగా మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని స్థానిక 4 వార్డ్ దివిటిపల్లి, ఎదిర సమీప ప్రాంతంలో అమర్ రాజా బ్యాటరీ గిగా ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తూ గత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తమరికి విదితమే అని ఆయన తెలియజేస్తూ , ప్రాజెక్ట్ విషయమై తీసుకున్న నిర్ణయం పైన స్థానిక వార్డ్ ప్రజలు గత కొంత కాలంగా తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. బీసీ సమాజ్ ఇదే విషయమై తమరితో చేయు విన్నపం ఏమనగా "అమర్ రాజా బ్యాటరీ లిథియం అయాన్ గిగా ప్రాజెక్టు " అనేది సైంటిఫిక్ పరిశోధనల ప్రకారం విపరీతమైన కాలుష్యాన్ని విడుదల చేస్తుందని, బ్యాటరీ తయారీలో వాడే ముడిపదార్థాలు కోబాల్ట్, నికెల్ మరియు మాంగనీస్ వంటి లోహాలు ఉంటాయి, ఇవి విషపూరితమైనవి మరియు అవి భూమిలో నీటిని మరియు వాయువుని, పర్యావరణాన్ని కలుషితం చేస్తాయి కాబట్టి ఇట్టి బ్యాటరీల నుండి వచ్చే వాయువు మరియు కలుషితమైన నీటిని వాడటం వల్ల ప్రజలు రోగాల బారిన పడతారు. దీని ద్వారా వచ్చే రోగాలు లంగ్ క్యాన్సర్ మరియు గుండె సంబంధిత ఇతర వ్యాధులు వస్తాయి. అంతే కాకుండా బ్యాటరీ కంపెనీలో పనిచేసే వారికి కూడా ప్రమాదమే, కాబట్టి ఇలాంటి ప్రాజెక్ట్ అనుమతులపైన మరొక్కసారి తమరు దయతో పరిశీలించి, స్థానిక ప్రజలకు, మహబూబ్ నగర్ పట్టణ ప్రజలకు మరియు పరిసర ప్రాంతాలు దాదాపుగా చాలా కిలోమీటర్ల వరకు ఉంటుందని ఒక అంచనా. కావున తమరు తగిన రీతిన న్యాయం చేయగలరని శ్రీనివాస్ సాగర్ కోరారు. అంతే కాకుండా ఈ విషయం లో విచారణ జరిగే వరకు ప్రాజెక్ట్ కు సంబంధించి జరుగుతున్న నిర్మాణాలను తక్షణం ఆపివెయ్యమని అమర్ రాజా కంపెనీ కి తగిన రీతిన ఆదేశాలు ఇచ్చి తాత్కాలికంగానైనా ఆపివేసే విదంగా తమరు చర్యలు తీసుకోగలరని ఆయన మనవి చేశారు. ఈ కార్యక్రమంలో జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, బీసీ సమాజ్ కో కన్వీనర్ సవారి సత్యం పాల్గొన్నారు.

## పాస్ బుక్ కోసం తాసిల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుచున్న పట్టించుకోవడం లేదు







**ధరూర్ మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలోని సాకలి రామన్న తండ్రి రామన్న ధరూర్ శివారులో సర్వేనెంబర్లో 105/క 3 ఒక ఎకరా 27 గుంటలు భూమి ఉన్నది దీనికి సంబంధించిన ఆర్ఓఆర్ పహని ధరణి అన్ని ఉన్నాయి కానీ దీనికి సంబంధించిన పాస్ బుక్కు కోసం తాసిల్దార్ కార్యాలయం చుట్టూ ఎన్నిసార్లు కాళ్లు అరిగేలా తిరిగినా తహసిల్దార్ మరియు ఆర్ ఐ లు కనికరించడం లేదు నీ భూమి ఇక్కడ లేదు అని అంటున్నారు. మరి ఎవరికైనా పట్టా చేయాలని చూస్తున్నారా అని రైతు కాళ్ళు అరిగేలా తిరుగుతున్న గాని తాసిల్దారు గానీ ఆర్ఐ గాని కనీసం పట్టించుకోవడం లేదు రైతును చిన్నచూపు చూస్తున్నారు. అదే సర్వే నెంబర్లు మా అన్నకు కూడా ఉంది మా అన్నకు పాస్బుక్ అన్ని వచ్చినాయి కానీ నాకు మాత్రం ఇవ్వలేదు. నా పేరు ఆర్ ఓ ఆర్ లో ఉన్నది పహాని ఉన్నది పాత పాస్ బుక్కు ఉన్నది ప్రజెంట్ ఇప్పుడు ధరణిలో కూడా నా పేరు ఉన్నది కానీ ధరూర్ మండల్ ఆర్ ఐ తహసిల్దారు నాకు కొత్త రైతు పాసు బుక్కు ఇవ్వట్లేదు నేను ప్రస్తుతము బిజారంలో నివసిస్తున్నాను కాబట్టి నా యొక్క భూమిని మరి ఎవరికైనా ఇవ్వాలని చూస్తున్నారేమో నాకు అన్యాయం చేస్తున్నారు అని రైతు ఆవేదన చెందుతూ పత్రికా సమక్షంలో వెళ్లబుచ్చుకున్నాడు. తాసిల్దార్ వెంకట్రావు వివరణ సర్వేనెంబర్ 105 లోని 11 మంది ఉన్నారు రైతులందరికీ నోటీసులు పంపుతాము సర్వేర్ సమక్షంలో మీయొక్క భూమి ఎక్కడ ఉందో చూయిస్తే దానిని కూడా సర్వే చేయించి 105 లోని మొత్తం భూమిని సర్వే చేయించి న్యాయం జరిగేలా చూస్తాము.

## పోలింగ్ సిబ్బంది శిక్షణ ద్వారా ఎన్నికల వీధుల పై అవగాహన - జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్

- శిక్షణకు గైర్హాజరైన సిబ్బంది 7,8 తేదీల్లో హాజరు కావచ్చు - రోజుకు రెండు బ్యాచులుగా శిక్షణ



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** పోలింగ్ సిబ్బంది పూర్తి స్థాయి శిక్షణ పొంది ప్రతీ విషయాన్ని కూలంకషంగా నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. శనివారం నాడు మహబూబ్ నగర్ జిల్లాలోని మూడు నియోజక వర్గాల పోలింగ్ సిబ్బందికి శిక్శణ ప్రారంభమైంది. ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులకు మూడు కళాశాలల్లో శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేసారు. మహబూబ్ నగర్ నియోజక వర్గం వారికి ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో, జడ్చర్ల నియోజక వర్గం వారికి బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో, దేవరకద్ర నియోజక వర్గం వారికి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో రోజుకు రెండు బ్యాచుల చొప్పున శిక్షణకు ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శనివారం శిక్షణా తరగతులను పర్యవేక్షించారు. పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులను, సిబ్బంది హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ విధుల్లో ఎటువంటి నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకుండా, జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని తప్పులు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. శిక్షణకు గైర్హాజరైన వారు 7,8 తేదీల్లో హాజరు కావచ్చని అన్నారు. మూడు తేదీల్లో హాజరు కాని పోలింగ్ సిబ్బంది పై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ నెల 6 నుండి 8 వరకు మొదటి శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా శిక్షణా నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. ఆయా పోలింగ్ సిబ్బందికి నిర్ధారిత తేదీల్లో రోజుకు రెండు విడతలుగా శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ శిక్షణా కార్యక్రమంలో 1233 పీఓలు, 1219 ఏపీఓలు, 2355 మంది ఓపీఓ లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట సహాయక రిటర్నింగ్ అధికారులు నవీన్, ముకుంద రెడ్డి, జిల్లా విద్యాధికారి రవీందర్, 6గురు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, 26 మంది మాస్టర్ ట్రైనర్లు, 26 మంది సాంకేతిక సిబ్బంది మరియు రెవెన్యూ తదితర సిబ్బంది శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే బిజెపి పార్టీ లక్ష్యం ఎంపీ అభ్యర్థి డీకే అరుణ



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం కోసం బిజెపి పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పాలమూరు పార్లమెంటు అభ్యర్థి మాజీమంత్రి డీకే అరుణ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన కోయిలకొండలో బిజెపి పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో డీకే అరుణ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. దేశాన్ని 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. నరేంద్ర మోడీ 9సంవత్సరాల కాలంలో దేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. భారతదేశంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి అభివృద్ధివైపు అడుగులు వేయించారన్నారు. జిల్లాలోని కొడంగల్ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా ప్రధాని నరేంద్ర మోడీ నిధులు ఇవ్వాల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అంకిళ్ల చెన్నారెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాసులు, మండల బిజెపి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మండల బిజెపి మాజీ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు గోవిందు నాయక్, పారుపల్లి రాములు గౌడ్, మల్లు రంగారెడ్డి, బి శ్రీధర్, వేణుగోపాల్, మండల బీజేవైఎం అధ్యక్షులు యాదిరెడ్డి, శ్రీకాంత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పేదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456